ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు చేయాలి

• మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిల్లర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 22 : రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని మిల్లర్లు వెంటవెంటనే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడలోని పలు రైస్ మిల్లులను శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ధాన్యానికి మద్దతు ధర అందించాలన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే పలుమార్లు మిల్లర్లను హెచ్చరించినా కొన్ని మిల్లర్ల వైఖరి ఇంకా మారలేదన్నారు. మొండి వైఖరి చూపించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

చలిదోన లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

• మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నాంపల్లి, మార్చి 22 : చలిదోన లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుంగపహాడ్ గౌరారం పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి రథోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ పుల్కరం వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, వెంకన్న, రవీందర్ రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

పిట్టంపల్లిలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల, మార్చి 22 : మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో శుక్రవారం సీతారామాంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. దేవాలయాలు హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీతావెంకటేశ్, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈసం బాబు, నాయకులు పాల్గొన్నారు.

హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనుపమ

హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమ, వైస్ చైర్‌పర్సన్ చంద్రకళను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, నాయకులు

హాలియా, మార్చి 22 : హాలియా మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్లను శుక్రవారం కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్‌పర్సన్‌గా ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన రెండో వార్డు కౌన్సిలర్ యడవల్లి అనుపమ, వైస్ చైర్‌పర్సన్‌గా అనుముల గ్రామానికి చెందిన పిల్లి చంద్రకళ ఎన్నికయ్యారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, పట్టణ ప్రజల సహకారం, అధికారుల తోడ్పాటుతో మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి జానారెడ్డి, కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు.

నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అన్నపూర్ణ

నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణకు, వైస్ చైర్‌పర్సన్ నాగరాణికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్

నందికొండ, మార్చి 22 : నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా 8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ, వైస్ చైర్‌పర్సన్‌గా 6వ వార్డు కౌన్సిలర్ నాగరాణి శుక్రవారం ఎన్నికయ్యారు. ఫిబ్రవరిలో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో బీఆర్ఎస్ చైర్‌పర్సన్ కర్ణ అనూషారెడ్డి, వైస్ చైర్మన్ మంద రఘువీర్ దిగిపోయారు. ఎన్నికల అధికారి, మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాస్ సమక్షంలో శుక్రవారం ఎన్నికల నిర్వహించగా కౌన్సిలర్లు వీరిని ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌కు ఎన్నికల అధికారి శ్రీనివాస్, నందికొండ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

I SAYED KAMAL PASHA, S/o. SAYED JOHNY BHASHA, Age: 42 years R/o.H.No.7-1373/1, Bangarugadda, Miryalaguda, Nalgonda Dist. My Name changed from SAYEED KAMAL PASHA S/o.SAYED JOHNY BHASHA, to SAYED KAMAL PASHA S/o. SAYED JOHNY BHASHA will be known as SAYED KAMAL PASHA S/o.SAYED JOHNY BHASHA , Cell: 8328261911.

PLOT FOR SALE

★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436. NT-327974

FLAT FOR SALE

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327957

PLOT FOR SALE

★హైదరాబాద్ @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Ph: 9666607146. NT-2326

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/- Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ దయచేసి బుకింగ్‌లు, సంప్రదించండి: (గా. ఎస్.కె. పాషా సర్కులేషన్)

సర్కిల్‌కాలనీ : 9182777026 | సర్కిల్‌కాలనీ : 9182777035 | దేవరకొండ : 9182777035

హనుమకొండ : 9182777059 | కరీంనగర్ : 9182777030 | ఖమ్మం : 9182777038

మిర్యాలగూడ : 9182777059 | సూర్యాపేట : 9182777050 | యాదగిరిగుట్ట : 9182777038

ప్రతి ఒక్కరికీ ఆర్థిక ప్రణాళిక అవసరం

• 12వ బెటాలియన్ పోలీసులకు శిక్షణలో ప్రొఫెసర్ ఆకుల రవి

పోలీసుల శిక్షణలో అవగాహన కల్పిస్తున్న ఎంజీయూ ప్రొఫెసర్ ఆకుల రవి

రామగిరి, మార్చి 22 : నేటి ఆధునిక సమాజంలో ప్రశాంతంగా కుటుంబ జీవనం సాగించాలంటే ప్రతి ఒక్కరికీ వారి స్థాయిని బట్టి ఆర్థిక ప్రణాళిక అవసరమని, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తే సుఖంగా ఉండవచ్చని ఎంజీయూ ప్రొఫెసర్ ఆకుల రవి అన్నారు. అన్నెపర్తి 12వ బెటాలియన్‌లో పోలీసులకు వ్యక్తిత్వ వికాసం – ఆర్థిక ప్రణాళిక అంశంపై శుక్రవారం నిర్వహించిన శిక్షణ సదస్సుకు ఆయన ముఖ్య వక్తగా హాజరై అవగాహన కల్పించారు. సంపదను అవసరం లేని వాటికి ఖర్చు చేయవద్దని, జాగ్రత్త వహించాలని సూచించారు. లేకుంటే అప్పులపాలు కావాల్సి వస్తుందన్నారు. వాటి నుంచి బయట పడడానికి కావాల్సిన వనరులు, అవకాశాలు, వసతులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్‌తో వివరించారు. ఆన్‌లైన్, సైబర్ మోసాలు జరుగుతున్నందున వాటి జోలికి వెళ్లవద్దన్నారు. స్థాయిని బట్టి చిన్న పెట్టుబడులను ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉంచడంతో భవిష్యత్తులో కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, ఉద్యోగ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రొఫెసర్ రవిని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రవిచంద్ర, అసిస్టెంట్ కమాండెంట్ ఆంజనేయులు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టు అప్రజాస్వామికం : ఆప్

నీలగిరి, మార్చి 22 : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యార శ్రీను అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనతి కాలంలోనే దేశంలో మూడో అతి పెద్ద రాజకీయ పార్టీగా ఎదిగి ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో అధికారంలోకి రావడాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఈడీని అడ్డం పెట్టుకుని కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. మోదీకి, ఎన్డీఏ కూటమికి అనుకూలంగా ఉంటే అవినీతిపరులు నీతిమంతులవుతారా? అని ప్రశ్నించారు. కేజ్రీవాల్ అరెస్ట్ ప్రజాస్వామ్యానికి చెంపపెట్టు లాంటిదని, ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు.

ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుసున్న మోదీ ప్రభుత్వం

నీలగిరి : దేశంలో ప్రజాస్వామ్యానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు మోదీ ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నదని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేశ్ యాదవ్ అన్నారు. యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ బ్యాంకు ఖాతాలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం క్లాక్‌టవర్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధంగా ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు జయంత్‌రెడ్డి, రాకేశ్, జహంగీర్, అజార్, నాగరాజు పాల్గొన్నారు.

రూ.2,69,500 పట్టివేత

అడవిదేవులపల్లి, మార్చి 22 : రాష్ట్ర సరిహద్దు అయిన సత్రశాల చెక్‌పోస్టు వద్ద శుక్రవారం ఓ వ్యక్తి వద్ద రూ.2,69,500 పట్టుకున్నట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెంటచింతల మండలం మల్లారం గ్రామానికి చెందిన సగినాల నరేశ్ ద్విచక్ర వాహనంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా అనుమతికి మించి నగదును మండలంలోని బాలెంపల్లి గ్రామానికి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఆ డబ్బు కు ఆధారాలు చూపించకపోవడంతో మిర్యాలగూడ ఆర్ఓకు అప్పగించామన్నారు.

1,36,400 స్వాధీనం

త్రిపురారం : మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడేనికి చెందిన వర్రె కొమురయ్య వద్ద 1,36,400 నగదును పోలీసులు పట్టుకున్నారు. హాలియా నుంచి మిర్యాలగూడ వైపు శుక్రవారం రాత్రి బైక్‌పై వస్తుండగా.. పోలీసులు తనిఖీ చేసి విచారించగా ఆధారాలు చూపించకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె.వీరశేఖర్ తెలిపారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

చందంపేట (దేవరకొండ), మార్చి 22 : దేవరకొండలో ఆర్టీసీ బస్టాండ్ పక్కన భవనంపై ఈ నెల 14న వెలుగుచూసిన ఓ మహిళను గొంతు కోసి చంపిన కేసును పోలీసులు చేధించారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో దేవరకొండ డీఎస్పీ గిరిబాబు కేసు వివరాలు వెల్లడించారు. డిండి మండలం గోనకోల్ గ్రామానికి చెందిన శ్రీలత దేవరకొండలో ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవించేది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సిద్ధనపాలెం గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సాంబయ్య పత్తి, మిరప, పొగాకు పంటలు సాగు చేస్తుండేవాడు. పంటలను తెంపేందుకు కూలీల అవసరం ఉండడంతో దేవరకొండకు చెందిన నర్సింహ, శ్రీలత పరిచయం అయ్యారు. కూలీలను సమకూర్చేందుకు గాను సాంబయ్యతో శ్రీలత ఒప్పందం చేసుకొని అతని వద్ద కొంత నగదు, సెల్‌ఫోన్ తీసుకుంది. అయితే.. కూలీలను సమకూర్చే విషయంలో సాంబయ్యకు శ్రీలతతో గొడవ జరుగడంతో తన వద్ద తీసుకున్న డబ్బులు, సెల్‌ఫోన్ తిరిగి ఇవ్వాలని అడిగాడు. డబ్బులు వెనక్కి ఇవ్వకపోవడంతో శ్రీలతపై కోపం పెంచుకున్న సాంబయ్య ఈ నెల 13న రాత్రి దేవరకొండ ఆర్టీసీ బస్టాండు పక్కన ఓ భవనంపై శ్రీలతకు మద్యం తాగించి గొంతు కోసి హతమార్చాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు సాంబయ్యను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. కేసును చేధించిన సీఐ నర్సింహులు, ఎస్ఐలు సైదులు, అజ్మీరా రమేశ్, నందులాల్, హెచ్‌సీఈ బాలూనాయక్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం

శాలిగౌరారం, మార్చి 22 : శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చిల్లంశెట్టి శోభ, శంకరయ్య దంపతుల కుమార్తె వివాహానికి ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణగౌడ్ రూ.20వేల నగదును శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కందాల సమరంరెడ్డి, బండపల్లి కొమురయ్యగౌడ్, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, చింత ధనుంజయ, తొట్ల పుల్లయ్య, గణేశ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఈదులూరులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

కట్టంగూర్, మార్చి 22 : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాధా ఫౌండేషన్ చైర్మన్ వల్లూరిపల్లి రాధమ్మ అన్నారు. మండలంలోని ఈదులూరులో బూరుగు అంజయ్య విజ్ఞాన భవనంలో రాధా ఫౌండేషన్, కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. పలు విభాగాలకు చెందిన 40 మంది డాక్టర్లు 800 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కామినేని ఆస్పత్రి మార్కెటింగ్ గ్రూప్ హెడ్ కె.సత్యనారాయణ, పీఆర్ఓ కిరణ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో 12 మందికి గాయాలు

నకిరేకల్, మార్చి 22 : పట్టణంలో వీధి కుక్కల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. పట్టణంలోని మూసీ రోడ్డులో ఏవీఎం స్కూల్ పరిసర ప్రాంతంలో శుక్రవారం ఓ పిచ్చికుక్క దారి వెంట పోయేవారిపై దాడి చేయసాగింది. గౌతమి పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు సైకిల్‌పై వెళ్తుండగా ఒకరిని, ఏవీఎం పాఠశాలకు చెందిన విద్యార్థులపై వీధి కుక్క దాడిచేసి గాయపరిచింది. తాటికల్ రోడ్డులో గ్యాస్ కంపెనీ వద్ద ఆటోలో ఇంటి సామాగ్రి దించుతుండగా ఓ వీధి కుక్క పలువురిపై దాడి చేసింది. అదేవిధంగా గోరెంకలపల్లి, మర్రూరు, చందంపల్లి, కడపర్తి గ్రామాల్లో మొత్తం 12 మందిపై కుక్కలు దాడి చేసినట్లు సమాచారం. గాయపడిన వారికి నకిరేకల్ ఏరియా ఆస్పత్రిలో టీకా, రేబిస్ ఇంజెక్షన్ ఇచ్చి చికిత్స అందించారు. గురువారం కూడా ఆరుగురిపై వీధి కుక్కలు దాడిచేయగా స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నట్లు సమాచారం.

దీంతో పట్టణ, మండల ప్రజలు భయభ్రాంతులకు గురువుతున్నారు. మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది వీధి కుక్కలను తరిమివేసి ప్రజలను రక్షించాలని పలువురు కోరుతున్నారు.

బీఎల్ఓలు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి : తాసీల్దార్

బీఎల్ఓల సమావేశంలో మాట్లాడుతున్న తాసీల్దార్ సురేశ్‌కుమార్

అడవిదేవులపల్లి, మార్చి 22 : పార్లమెంట్ ఎన్నికల విధులను బీఎల్ఓలు సక్రమంగా నిర్వర్తించాలని తాసీల్దార్ సురేశ్‌కుమార్ అన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్లతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 17 పోలింగ్ బూత్‌లలో 85 సంవత్సరాలు దాటిన వృద్ధుల వివరాలతోపాటు దివ్యాంగుల వివరాలను సేకరించి వారు తమ ఇంటి నుంచే ఓటు వేసే విధంగా దరఖాస్తులు స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్యాంసుందర్, బీఎల్ఓలు శోభారాణి, మణెమ్మ, బాలకృష్ణ, రమాదేవి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, మార్చి 22 : పట్టణంలోని ఆయా వార్డుల్లో చెట్ల కొమ్మలను తొలగించనున్నందున శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈలు కె.వెంకట్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 6గంటల వరకు మిర్యాలగూడ టూ టౌన్ సబ్‌స్టేషన్ నుంచి టౌన్ 1 పరిధిలోగల 11కేవీ బంగారుగడ్డ ఫీడర్, 11కేవీ సీతారాంపురం ఫీడర్లు, టూటౌన్ 2 పరిధిలో గల 11 కేవీ శాంతినగర్ ఫీడర్, 11కేవీ అశోక్‌నగర్ ఫీడర్లలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

తిరుమలగిరి మండంలంలో..

తిరుమలగిరి (సాగర్) : విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించనున్నందున 33/11 కేవీ తిరుమలగిరి(సాగర్), 33/11 కేవీ రాజవరం సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సౌజన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6:30 నుంచి 10గంటల వరకు కొంపల్లి, తిరుమలగిరి, రాజవరం, బోయగూడెం, శిల్గాపురం, గరికెనట్‌తండా, రంగుండ్ల, రంగుండ్లతండా, జువ్విచెట్టుతండా, గమానత్‌నాయక్‌తండా, సుంకిశాలతండా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. గృహ, వాణిజ్య వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

నిడమనూరు మండలంలో..

నిడమనూరు : మండలంలోని నిడమనూరు, తుమ్మడం, ముప్పారం సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని ఫీడర్ల పరిధిలో చెట్లు తొలగించనున్నందున విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. నిడమనూరు, వెంకట్‌నగర్, పార్వతీపురం, శాఖాపురం, మార్లగడ్డ తండా, మార్లగడ్డ క్యాంపు, మార్తివారిగూడెం, ఇండ్లకోటయ్య గూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

30 వరకు ఆసరా పింఛన్ల పంపిణీ

నల్లగొండ, మార్చి 22 : ఆసరా పింఛన్లను ఈ నెల 30వరకు పంపిణీ చేస్తారని, పింఛన్ దారులు పోస్టల్ శాఖ ద్వారా తీసుకోవాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్‌ను నేరుగా తీసుకోవాలని మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. పింఛన్ సొమ్ములో 16 రూపాయలు కూడా తీసుకోవాలని తెలిపారు.

గ్రానైట్ లారీలు పట్టివేత

మాడ్గులపల్లి, మార్చి 71 : ఆంధ్రా రాష్ట్రం నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న గ్రానైట్ రాయి లారీలను పోలీసులు శుక్రవారం మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నారు. వాడపల్లి చెక్‌పోస్టు వద్ద లారీలను తనిఖీ చేస్తుండగా మూడు లారీలు వేగంగా మాడ్గులపల్లి వైపు రావడంతో టోల్‌ప్లాజా వద్ద పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.

సీఎం రేవంత్‌రెడ్డికి పంచాగం అందజేత

సీఎం రేవంత్‌రెడ్డికి పంచాంగం అందజేస్తున్న డీడీఎన్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోహనశర్మ, అర్చక సంఘాల నాయకులు

రామగిరి, మార్చి 22 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో తెలంగాణ దూప, దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పెన్నా మోహనశర్మ ఆధ్వర్యంలో అర్చక సంఘాల నాయకులు, అర్చక ప్రముఖులు కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల నల్లగొండలో ఆవిష్కరించిన శ్రీక్రోదినామ సంవత్సర పంచాగాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలను పరిష్కరించాలని మోహనశర్మ కోరారు. అర్చక, బ్రాహ్మణుల, డీడీఎన్ఎస్ అర్చకుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ముఖ్యమంత్రి వెల్లడించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చక జేఏసీ రాష్ట్ర చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, నాయకులు రవీంద్రశర్మ, అర్చక సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలను బాధ్యతాయుతంగా పెంచాలి

సామాజిక తనిఖీ సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీఓ నాగిరెడ్డి

• డీఆర్డీఓ నాగిరెడ్డి

నల్లగొండ రూరల్, మార్చి 22 : నర్సరీల్లో మొక్కలను బాధ్యతాయుతంగా పెంచాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీఆర్డీఓ నాగిరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ఉపాధి హామీ పనులపై 13వ విడుత సామాజిక తనిఖీలో ఆయన పాల్గొన్నారు. 2022-23 సంవత్సరం వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. ఏడాది కాలానికి 5,89,72,900 రూపాయలు మెటీరియల్, కూలీలకు చెల్లించినట్లు తెలిపారు. అనంతరం డీఆర్డీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల పేర్లను హాజరు పట్టికలో ఉన్నట్లుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. జాబ్ కార్డులను అప్‌డేట్ చేయాలని, కూలీలకు వేతనం ఎక్కువగా వచ్చేలా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ నవీన్, క్లస్టర్ ఏపీడీ ఉపేందర్‌రెడ్డి, ఏపీఓ స్ఫూర్తిరెడ్డి, ఎస్ఆర్‌పీలు, టీఏలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ప్రతిపక్ష నాయకుల అరెస్టు

• సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

రామగిరి, మార్చి 22 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు, నాయకులను అరెస్టు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ సంస్థలపై ఐటీ, ఈడీ, సీబీఐ దాడులు చేయడంతో ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీజేపీకి కోట్ల రూపాయలు అందాయని, వాటి వివరాలను వెల్లడించాలని సీపీఎం సుప్రీంకోర్టుకు వెళ్లిందని తెలిపారు. తెలంగాణలో రజాకార్ సినిమా పేరుతో హిందూ, ముస్లింల మధ్య గొడవ సృష్టించడానికి బ